అభివృద్ధి బాటలో విజయనగరం

జిల్లా ప్రజల కల నెరవేర్చిన 2023

ఈ ఏడాదిలో 34 పథకాలతో రూ.2,661 కోట్లు లబ్ధి

జిల్లా పరిషత్ చైర్పర్సన్ మజ్జి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-విజయనగరం : అభివృద్ధి సంక్షేమ కార్యమాలతో విజయనగరం జిల్లా పురోభివృద్ధిలో దూసుకుపోతోందని జిల్లా పరిషత్ చైర్పర్సన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. జిల్లా చరిత్రలో 2023వ సంవత్సరం సువర్ణాక్షరాలతో నిలిచి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ , ఈ ఏడాది జిల్లాలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. జిల్లా పేరును జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో చిరస్థాయిగా నిలిపి ఉంచే భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి శంకుస్థాపన చేశారని చెప్పారు. ఇది జిల్లా చరిత్రలో మేలు మలుపని, అభివృద్ధికి వరమని ఆయన పేర్కొన్నారు. ఎన్నో ఏళ్ల నుండి జిల్లా వాసులు కంటున్న కలను సాకారం చేస్తూ, ప్రభుత్వ వైద్య కళాశాలను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రారంభించడం, జిల్లా అభివృద్ధి పట్ల ఆయనకు ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు. ఈ వైద్య కళాశాల ఏర్పాటుతో జిల్లా వాసులకు అత్యున్నత వైద్యసేవలు అందుబాట లోకి వచ్చాయన్నారు. అలాగే గత ప్రభుత్వం పూర్తిగా విస్మరించిన కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయానికి కేంద్ర మంత్రితో కలిసి, రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి శంఖుస్థాపన చేయడం మేలు మలుపని అన్నారు. ప్రజల కష్టసుఖాల్లో నిత్యం అండగా ఉండే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, జిల్లాలో పర్యటించి, కంటకాపల్లి రైలు ప్రమాద బాధితులను ఓదార్చి, వారికి ఆపన్న హస్తం అందించారని చెప్పారు. విద్యారంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టి, రాష్ట్రాన్ని విద్యాంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దారని కొనియాడారు. జిల్లాలో ఎన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో జిల్లాలోని వెనుకబాటుతనాన్ని రూపుమాపేందుకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని తెలిపారు. ఒక్క ఈ ఏడాది కాలంలోనే జిల్లాలో 34 పథకాలను అమలు చేయడం ద్వారా, సుమారు సుమారు రూ.2,661 కోట్ల రూపాయల మేర లబ్ధి చేకూర్చడం జరిగిందని చెప్పారు. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా దాదాపు 11 రకాల ప్రభుత్వ సేవలను ఉచితంగా ఇంటివద్దనే అందించామని చెప్పారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం లో భాగంగా పేదల ఇంటి వద్దకే అత్యున్నత వైద్యాన్ని అందించి, వేలాదిమందికి వైద్య పరీక్షలు నిర్వహించి, వైద్య సేవలను అందించామని తెలిపారు. జనవరి రెండవ తేదీ నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమం మొదలు అవుతుందని వెల్లడించారు. దేశంలోనే ఏ రాష్ట్రంలో లేనివిధంగా ఆరోగ్య శ్రీ పరిమితిని రూ .5 లక్షల నుంచి రూ. 25 లక్షలకు పెంచిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. దీనివల్ల లక్షలాదిమంది పేదలు లబ్ధి పొందనున్నారని చెప్పారు. అలాగే దేశానికి ఆదర్శంగా మన రాష్ట్రంలో శాశ్వత భూ హక్కు మరియు భూ రక్ష ద్వారా భూముల రీ సర్వే చేయడం జరుగుతోందని చెప్పారు. దాదాపు వంద సంవత్సరాల తర్వాత జరుగుతున్న ఈ ప్రక్రియ చారిత్రాత్మకమని ఆయన అభివర్ణించారు. ఇచ్చిన మాటకు కట్టుబడి పెన్షన్లను రూ.3 వేలకు పెంచి, జనవారిలో అందించనున్నామని తెలిపారు. అలాగే వైయస్సార్ ఆశరా పథకం కింద జనవరి 23న, వైయస్సార్ చేయూత పథకం కింద ఫిబ్రవరి 5న లబ్ధిదారులకు నాలుగో విడత నిధులను జమ చేయనున్నట్లు తెలిపారు. ఇచ్చిన హామీలలో దాదాపు 99 శాతం పూర్తి చేయడం ద్వారా ముఖ్యమంత్రి ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. పేదల సొంతింటి కలను నిజం చేసేందుకు ఇళ్ల స్థలాలను, ఇళ్లను మంజూరు చేశామన్నారు. రైతుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను చేపట్టం జరిగిందనీ తెలిపారు. పంట పొలాలకు సాగునీరు, త్రాగునీరు అందించే లక్ష్యంతో, తోటపల్లి, తారకరామ తీర్థ సాగర్ ప్రాజెక్టుల నిర్మాణం జరుగుతోందని చెప్పారు. జిల్లాలో జాతీయ రహదారుల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వానికి సంపూర్ణ సహకారం అందిస్తూ, భూ సేకరణ పూర్తిచేసిమని తెలిపారు. ప్రస్తుతం 516 ఈ , ఎన్హెచ్ 130 సిడి జాతీయ రహదారుల నిర్మాణం జోరుగా జరుగుతోందని తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగంగా నిర్వహిస్తూ , వారం లోపే రైతుల ఖాతాల్లో డబ్బు జమ చేస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశాలకు అనుగుణంగా, మంత్రి బొత్స సత్యనారాయణ నేతృత్వంలో జిల్లా ప్రజా ప్రతినిధులు, అధికారులు జిల్లా అభివృద్ధికి కట్టుబడి ఉండి చిత్తశుద్ధి తో కృషి చేస్తున్నారని తెలిపారు. జిల్లాలోని వెనుకబాటు తనాన్ని రూపు మాపి, అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా నడిపిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి జిల్లా ప్రజలంతా మరోసారి అండగా నిలవాలని జెడ్పీ చైర్మన్ విజ్ఞప్తి చేశారు. విలేకరుల సమావేశంలో పార్టీ నాయకులు కేఎస్ శివరామరాజు, పి శ్రీరాములు పాల్గొన్నారు.

విశాలాంధ్ర క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

విశాలాంధ్ర-విజయనగరం: "విశాలాంధ్ర' నూతన సంవత్సర కాలెండర్,డైరీలను జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ఆదివారం ఆవిష్కరించారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన కాలెండర్, డైరీలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తోందన్నారం.జిల్లా ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులు, అనధికా రులకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశాలాంధ్ర బుక్ హౌస్ మేనేజర్ ఇబ్రహీం, సర్క్యులేషన్ ఇన్చార్జ్ గిరిధర్ సింగ్ పాల్గొన్నారు.

జంగిల్ క్లియరెన్స్ ను పట్టించుకోని అధికారులు

ప్రాణాంతకంగా మారిన ఆర్ అండ్ బి రోడ్లు

తరచూ ప్రమాదాలకు గురవుతున్న వాహనదారులు

విశాలాంధ్ర -వేపాడ : మండలంలోని రోడ్లు భవనాల శాఖకు చెందిన అనేక రోడ్లలో జంగిల్ క్లియరెన్స్ చేపట్టడంలో అధికారులు విఫలమవుతున్నారు. మండలంలోని ప్రతి రోడ్డులో జంగిల్ బాగా పెరిగిపోవడంతో మలుపుల వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. ముఖ్యంగా మండలంలోని వేపాడ వావిలపాడు రోడ్డు, బల్లంకి, బానాది రోడ్లు, సోంపురం - ఆనందపురం రోడ్డు, బొద్దాం - కేజీపూడి రోడ్డు, సోంపురం - జాకేరు, దబ్బిరాజు పేట తదితర గ్రామాల రోడ్లలో జంగిల్ బాగా పెరిగిపోవడం మరో పక్క వాహనాల చోదకులు మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు తరచూ జరగడం వల్ల ప్రాణాలు కోల్పో వడమే కాకుండా తీవ్ర గాయాల పాలైన సందర్భాలు కోకొల్లలు చెప్పవచ్చు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మండలంలోని అన్ని రోడ్లలో పేరుకుపోయిన జంగిల్ ను క్లియరెన్స్ చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

కేజీబీవి కేంద్రాన్ని సందర్శించిన బాలల హక్కుల కమిషనర్ కేసలి అప్పారావు

విశాలాంధ్ర-మెరకముడిదాం: మండల కేంద్రములో నిర్వహించ బడుతున్న కేజీబీవి కేంద్రాన్ని సందర్శించిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ శ్రీ కేసలి అప్పారావు.ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ త్వరలో జరగబోయే పదవ తరగతి మరియు ఇంటర్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఒత్తిడి లేకుండా ప్రణాళికా బద్ధంగా చదువుకొని విజయం సాధించాలని సూచించారు.పరీక్ష సమయంలో ఆరోగ్యం విషయాల్లో జాగ్రత్తలు పాటించాలని సూచించారు.విద్యార్థులు సెల్ ఫోన్లు కి,సోషల్ మీడియాకి దూరంగా ఉండాలని సూచించారు. ప్రణాళికా బద్ధంగా చదువుకొని వారు అనుకున్న లక్ష్యాన్ని సాధించడానికి నిరంతరం కృషి చేయాలని అవి సాధించడానికి సిబ్బంది కృషి చేయాలని,విలువలు తో కూడుకున్న విద్యను అందించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.వంట గది,నిత్యావసర సామాన్లు గది, సీసీ కెమెరాలు పనితీరు పరిశీలించి విద్యార్థులు కు అందుతున్న సేవలు గురుంచి ఆరా తీసి సంతృప్తి వ్యక్తం చేశారు.విద్యార్థులు తల్లిదండ్రులు తో మాట్లాడారు.

ఆ రియల్ వ్యాపారం వెనుక పెద్దల అండ..!

పంచాయితీ వాటా భూమి అడిగేందుకు వెనుకంజ

ఆక్రమించిన ప్రభుత్వభూమిని స్వాధీనం తీసుకోవాలని డిమాండ్

విశాలాంధ్ర-జామి: పేదవాడు ప్రభుత్వ స్థలంలో చిన్నపాక వేస్తే అధికారులు ఆగమేఘాలమీద దండయాత్ర చేస్తారు. కానీ పెద్దల అండదండలు ఉంటే నచ్చిన విదంగా రియల్ వ్యాపారాన్ని సాగించవచ్చు. అందుకు ఉదాహరణగా జామిమండలంలోని అట్టాడ గ్రామ పంచాయితీ పరిదిలోని ఓ సొసైటీ వేసిన లేఅవుట్ను ఉదాహరణగా చెప్పుకోవచ్చు.. వివరాల్లోకి వెళితే.. అట్టాడ పంచాయతీ పరిదిలో గ్రామానికి ఆనుకుని ఓ సొసైటీ దాదాపు 30 ఎకరాలకు పైగా భూములను కొనుగోలు చేసి లేఅవుట్ వేసింది. పంచాయతీ నిభందనల మేరకు 10 శాతం భూమిని రిజిస్ట్రేషన్ చేసింది. అంత వరకు బాగానే ఉంది. కానీ అక్కడనుంచే అసలు కథ మొదలయింది. పంచాయతీకి రిజిస్ట్రేషన్ చేసిన భూమిని ఆరేళ్ళ కాలం గడిచినా పంచాయతీకి అప్పగించడంలేదు. దీనిపై స్థానిక సర్పంచ్ పోతల అమ్మన్న దొర అలుపెరగని పోరాటం చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్ సైతం ఫిర్యాదు చేసినా ప్రయోజనం లేకపోయింది. అయితే ఈసొసైటీ వెనుక కొందరు అధికార పెద్దల అండదండలు ఉన్నాయని సమాచారం. వారి ఒత్తిడికి జిల్లానుంచి మండల స్థాయి అధికారులు తలవంచాల్సి వస్తోందని స్థానికులు గుసగుస లాడుకుంటున్నారు. పంచాయతీ భూమిని అప్పగించేందుకు యాజమాన్య ప్రతినిధిలు ససేమిరా అంటున్నారు. అసలు పంచాయతీకి ఇచ్చిరన భూమి ఉందా లేక అది కూడా లేఅవుట్ వేసి అమ్మేసారా అనేది ఇప్పుడు అందరిలో నెలకొన్న అనుమానం. ఇక ఈలేఅవుట్లో ప్రభుత్వ భూమిని పక్కాగా కలిపేసారనేది స్పష్టంగా తెలిసిపోయింది. ఇటీవల రెవెన్యూ సిబ్బంది సర్వే చేయగా ఒకటిన్నర ఎకరాలు భూమి ప్రభుత్వ భూమి ఉన్నట్లు గుర్తించారు. మరి అటువంటి అక్రమణ దారులపై ఎటువంటి చర్యలు తీసుకుంటారో అధికారులే చెప్పాలి మరి. తమ లేఅవుట్ విషయంలో అధికారులు పట్టించుకోకుండా సొసైటీ వెనుక ఉన్న పలువురు పెద్దలు పావులు కదుపుతున్నారని స్థానికులు చెప్పుకుంటున్న విషయాలు. ఇప్పటికైనా నిభందనలు అతిక్రమించిన ఈలేఅవుట్దారులపై పరిశీలన చేసి చర్యలు తీసుకోవాలని అట్టాడ గ్రామ ప్రజలు కోరుతున్నారు.

సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో అభివృద్ధి పథంలో జిల్లా : కలెక్టర్

విశాలాంధ్ర-విజయనగరం : జిల్లాలో వివిధ వర్గాల వారి సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న పలు పథకాలు, కార్యక్రమాలతో గత ఏడాది గణనీయమైన పురోగతి సాధించామని, వచ్చే ఏడాది కూడా యీ అభివృద్ధి పథాన్ని కొనసాగిస్తూ మరింత పురోగతి సాధిస్తుందని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఆకాంక్షిం చారు. నూతన సంవత్సరంలో అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధిపొందుతూ తమ జీవన ప్రమాణాలను మెరుగుపరచు కోవడం ద్వారా కొత్త ఏడాది వారి జీవితాల్లో వెలుగులు నింపాలని కోరుకుంటున్నట్టు నూతన సంవత్సర సందేశంలో పేర్కొన్నారు.

టీడీపీ శ్రేణులు, ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర కార్యదర్శి గొంప

విశాలాంధ్ర-శృంగవరపుకోట : టీడీపీ నియోజకవర్గ శ్రేణులు, ప్రజలకు తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గొంప క్రిష్ణ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. విశాలాంధ్ర ప్రతినిధితో గొంప క్రిష్ణ ఆదివారం మాట్లాడుతూ 2024 నూతన సంవత్సరంలో రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని భగవంతుడుని ప్రార్థిస్తున్నట్టు తెలిపారు.

జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు: మంత్రి బొత్స

విశాలాంధ్ర-విజయనగరం: వచ్చే ఏడాదిలో జిల్లాలోని ప్రతి కుటుంబం ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెంది జిల్లా ప్రజలంతా నూతన సంవత్సరంలో ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో జీవించాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ఆకాంక్షించారు. జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, గత ఏడాది జిల్లా అభివృద్ధిలో మైలురాయి అనదగిన ప్రాజెక్టులకు ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలో శ్రీకారం చుట్టామని, వచ్చే ఏడాది జిల్లా అభివృద్ధికి మరింత ఆశాజనకంగా వుంటుందని ఆకాంక్షిస్తున్నట్టు పేర్కొన్నారు.

బలిజిపేటలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ "కార్యక్రమం

విశాలాంధ్ర-బలిజిపేట: మండలకేంద్రంలో ఆదివారం టీడీపీ నియోజకవర్గ ఇంఛార్జి బోనెల విజయచంద్ర ఆధ్వర్యాన బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారంటీ "కార్యక్రమాన్ని నిర్వహించారు. బలిజిపేట మండలం తెలుగుదేశం పార్టీ మండలఅధ్యక్షులు, క్లస్టర్, యూనిట్,బూత్ ఇంఛార్జిలతో కలిసి తెలుగుదేశం-జనసేనా ప్రభుత్వం ఏర్పడ్డాక చేయబోయే సంక్షేమ పథకాలుబాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారంటీకార్యక్రమం గూర్చి వివరించారు. ప్రతీ గడపకు వెళ్తూ త్వరితగతిన పూర్తిచేయాలని నాయకులను కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు పెంకి వేణుగోపాల్ నాయుడు,క్లస్టర్ ఇంఛార్జి రాంబాబు, సీనియర్ నాయకులు బార్నాల సీతారాం, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కబడ్డీ, ఖో ఖో ఆటలు ఆడుతూ అంగన్వాడీలు నిరసన

విశాలాంధ్ర-శృంగవరపుకోట: అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు కబడ్డీ, ఖోఖో వంటి ఆటలు ఆడారు. తమ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీల సంఘ మహిళా నేతలు వి.మాణిక్యం, శ్యామల, డి.జయలక్ష్మి, సుశీల తదితరులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని అంగన్వాడీల కన్నా తమ వేతనాలు పెంచాలని, వెంటనే గ్రాడ్యుటీ మంజూరు చేయాలని, మినీ కేంద్రాలను మెయిన్ సెంటర్లుగా మార్పు చేయాలని, రిటైర్మెంట్ వయసు పెంచాలని, రిటైర్మెంట్ సమయంలో ఉన్న వేతనానికి సగం పెన్షన్ రూపంలో ఇవ్వడంతో పాటు మిగిలిన డిమాండ్లను పరిశీలించి వీలైనంత తొందరగా పరిష్కరించాలని కోరారు. లేకుంటే మరింత ఉధృతంగా సమ్మె కొనసాగిస్తామని అంగన్వాడీ నేతలు హెచ్చరించారు.

4న పించన్లు పంపిణీ

విశాలాంధ్ర-జామి: ప్రభుత్వం ప్రతీనెలా అందజేసే సామాజికపింఛన్లను ఈనెల 4తేదీనుంచి లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందని అధికారులు తెలిపారు. ఈనెల నుంచి అదనంగా మరో రూ.250 పెరిగింది, దీంతో ఒక్కొక్కరికి రూ.3వేలు ఇవ్వడం జరుగుతుందన్నారు. 3వతేదీన ముఖ్యమంత్రి ప్రారంభిస్తారని, 4తేదీన ఉదయం నుంచి వలంటీర్లు ఇంటింటికి వచ్చి పించన్లు అందజేయనున్నారన్నారు. ఈమేరకు గ్రామాలలో దండోరా రూపంలో ప్రజలకు తెలియజేసారు. లబ్దిదారులు ఈవిషయాన్ని గ్రహించాలన్నారు.

పార్వతీపురం మన్యం

టీడీపీ కౌన్సిలర్ పై దాడిచేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర -సీతానగరం: పార్వతీపురం పురపా లక సంఘంలో శనివారం వైఎస్సార్సీపీ కౌన్సిలర్ సుదీర్ మరికొంత మంది బయట వ్యక్తులుకలిసి టీడీపీ 8వ వార్డు కౌన్సిలర్ కోరాడ నారాయణరావుపై దాడిచేయడం గర్హనీయమని, దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని మండల టీడీపీనాయకులు అన్నారు.ఆదివారం సీతానగరం మండల కేంద్రంలో విలేకరులసమావేశాన్ని నిర్వహించారు. కౌన్సిల్ హాల్లో ప్రజా సమస్యలపై అడిగిన ప్రశ్నలకు వైఎస్సార్సీపీ నేతలు సమాధానం చెప్పక భౌతికదాడులకు పాల్పడట దారుణమన్నారు.పార్వతీపురం పురపాలక సంఘంలో శనివారం జరిగిన సంఘటనను చూసిన అన్ని వర్గాల ప్రజలు దీన్ని ఖండిస్తున్నట్లు చెప్పారు. ఎన్నడూ ఇటువంటి సంఘటనలు జరగలేదన్నారు. తక్షణమే నారాయణరావుపై దాడిచేసిన కౌన్సిలర్, ఇతర న్యాయకులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో చట్టసభలో ఇటువంటి సంఘటనలు జరగకుండ చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. దీన్ని సీరియస్ గా పరిగణించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో టీడీపీ నాయకులు రౌతు వేణుగోపాలనాయుడు, బుడితి శ్రీనివాసరావు, సబ్బాన శ్రీను,రెడ్డి సింహాచలం నాయుడు, గరికయ్య, వంజరాపు గుంపస్వామి, సబ్బాన జగన్నాధం, చింతాడ సత్యనారాయణ, గౌరునాయుడు, గోపాల్, బోను శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సాంప్రదాయ నృత్యాలతో అంగన్వాడీ ల నిరసన



విశాలాంధ్ర -కురుపాం: అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గత ఇరవై రోజుల గా నిరసనలు చేపడుతున్న అంగన్వాడీ లు ఆదివారం వినూత్నమైన రీతిలో గిరిజన సాంప్రదాయ నృత్యాలతో నిరసనలు వ్యక్తం చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం ఉన్నట్లో లేనట్టే ఉందని ఇరవై రోజులు గా అంగన్వాడీ సేవలు శాస్వితంగా మూసి వేసి నిరసనలు చేస్తున్న తూతూమంత్రంగా ప్రకటన చేసి కాలయాపన చేయడం సరికాదని సరైన పరిష్కారం ప్రకటించే వరకు పోరాటం కొనసాగుతుందని అన్నారు.

విశాలాంధ్ర క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే జోగారావు

విశాలాంధ్ర- పార్వతీ పురం/సీతానగరం: పేద, బడుగు, బలహీన వర్గాల సమస్యలపై కథ నాలనుప్రచురించి వాటిని పరిష్కారం కోసం గత 72ఏళ్లుగా కృషిచేస్తున్న విశాలాంధ్ర దినపత్రిక అభినందనీయమని పార్వతీపురం ఎమ్మెల్యే అలజింగి జోగారావు తెలిపారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో విశాలాంధ్ర 2024 క్యాలెండర్ ను ఆయన చేతులు మీదుగా ఆవిష్కరణ చేశారు. క్యాలెండర్ చక్కగా ఉందని కితాబునిచ్చారు. ఆయనతో పాటు పలువురు నాయకులు, విశాలాంధ్ర పత్రిక విలేకరులు పాల్గొన్నారు.

టీడీపీ ఇంచార్జి విజయ్ చంద్ర విశాలాంధ్ర క్యాలెండర్ ఆవిష్కరణ



విశాలాంధ్ర- పార్వతీ పురం/ సీతానగరం: పేద, బడుగు, బలహీన వర్గాల సమస్యలపై కథనాలను ప్రచురించి వాటిని పరిష్కారం కోసం గత 72ఏళ్లుగా కృషిచేస్తున్న విశాలాంధ్ర దినపత్రిక అభినందనీయమని పార్వతీపురం టీడీపీ నియోజక వర్గ ఇంచార్జి బోనెల విజయ్ చంద్ర తెలిపారు.ఆదివారం తనకార్యాలయంలో విశాలాంధ్ర 2024 క్యాలెండర్ ను ఆయన చేతులు మీదుగా ఆవిష్కరణ చేశారు. క్యాలెండరు 12పేజీలు సంతృప్తి కరంగా ఉన్నాయని తెలిపారు. ఆయనతో పాటు పలువురు నాయకులు, విశాలాంధ్ర పత్రిక విలేకరులు పాల్గొన్నారు.

రామవరంలోబాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం

విశాలాంధ్ర -సీతానగరం: మండలంలోని ఆదివారం టీడీపీ నియోజకవర్గ ఇంఛార్జి బోనెల విజయచంద్ర ఆధ్వర్యాన బాబు ష్యూరిటీ - భవిష్యత్తు కార్యక్రమాన్ని రామవరం, రెడ్డివానివలస గ్రామాల్లో నిర్వహించారు. టీడీపి కార్యక్రమాలు గూర్చి వివరించారు. గ్రామాల ప్రజలతో కలిసి ప్రజా వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో బాగంగా తెలుగుదేశం - జనసేనా ప్రభుత్వం ఏర్పడ్డాక చేయబోయే సంక్షేమ పథకాలు" బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ " కార్యక్రమాన్ని గూర్చి వివరించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ రెడ్డి సత్యం నాయుడు,సీనియర్ నాయకులు రెడ్డి సింహాచలంనాయుడు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అర్థనగ్న ప్రదర్శనలతో ప్రభుత్వానికి బుద్ధి రావాలి.....

ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్

విశాలాంధ్ర-బెలగాం: గడిచిన ఆరు రోజులు గా రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు సమ్మె చేపడుతున్నారని, 6.వ రోజు ఆదివారం రాష్ట్ర వ్యాప్తంగా పట్టణాల్లో కార్మికులు అర్ధనగ్న ప్రదర్శన నిర్వహిస్తు న్నారని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ తెలిపింది. 6.వ రోజు పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో మున్సిపల్ కార్యాలయం నుండి మెయిన్ రోడ్డు గుండా అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమాన్ని నిర్దేశించి ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఈయు రాష్ట్ర కార్యదర్శి ఎన్.వై నాయుడు, సిఐటియు జిల్లా కోశాధికారి జి.వెంకటరమణ, యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎన్. శంకర్రావు మాట్లాడుతూ రాష్ట్రంలో మున్సిపల్ కార్మికుల సమ్మె పట్ల ప్రభుత్వం అక్కసు వెల్లగక్కు తుందని, పోటీ కార్మికులను తెచ్చి, పనిముట్లు తెచ్చి, పని చేయించాలని చూస్తుందని, దీనిని ప్రతిఘటిస్తున్న కార్మికులు, కార్మిక నాయకులపై, అరెస్టులు, కేసులు పెట్టి భయాందోళనకు గురిచేస్తున్నారని,దీన్ని యూనియన్ తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. అంతవరకు పోరాటం కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో పార్వతీపురం పట్టణ కమిటీ నాయకులు ఎం. శివ, మల్లేష్, సింహాచలం, గాంధీ, చిన్నమ్మలు, టి.వినయ్, నాగరాజు, అనిల్, తాతబాబు, క్రాంతి, పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్ నిషాంత్ కుమార్

విశాలాంధ్ర-పార్వతీపురం: జిల్లా ప్రజలకు 2024 నూతన సంవత్సర శుభాకాంక్షలను జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు.ఆదివారం ఒకప్రకటన విడుదల చేశారు. 2024 నూతన సంవత్సరంలో జిల్లా ప్రజలు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు పొందాలని ఆకాక్షించారు. నూతన సంవత్సరం ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడటంలో మరింత ముందుకు సాగుటకు దోహదం చేయాలని ఆయన ఆకాక్షించారు. ప్రతి ఒక్కరూ చక్కని ఆరోగ్యం, ఆర్థిక అభివృద్ధి సాధించాలని, రక్త హీనత నివారణ వంటి అంశాలపై దృష్టి సారించాలని ఆయన అన్నారు. జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది అందరూ సహకరించి నూతన సంవత్సరంలో జిల్లా ప్రగతి దిశలో పయనించుటకు తోడ్పడాలని కోరారు.

3, 4 తేదీల్లో అగ్రిగోల్డ్ బాధితులతో దీక్ష



విశాలాంధ్ర-బెలగాం : అగ్రిగోల్డ్ కస్టమర్స్ & ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు విజయవాడ హనుమంతరాయ గ్రంథాలయంలో మరణించిన అగ్రిగోల్డ్ బాధితుల కుటుంబ సభ్యులతో జనవరి 3, 4 తేదీలలో 30 గంటల పాటు జరుగుతున్న దీక్షల్లో మరణించిన బాధిత కుటుంబ సభ్యులతో పాటు అగ్రిగోల్డ్ బాధితులు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అగ్రిగోల్డ్ కస్టమర్స్ & ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఈవి నాయుడు విజ్ఞప్తి చేశారు. ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో మన బలం చూపించవలసిన అవసరం వుందని కావున మిత్రులు ఆలోచించి మీరు, మీతో పాటు మీకు తెలిసిన వారికి కూడా తెలియజేసి, 2024 జనవరి 3వ తేదీ బుధవారం ఉదయం గం.9లకు విజయవాడ రావలసిందిగా కోరారు.

చనిపోయిన బాధితుల వారివి తీసుకురావలసినవి

మరణించిన వారి డెత్ సర్టిఫికెట్ జెరాక్స్, ఆధార్ కార్డ్ జెరాక్స్ 4 కాపీలు, రేషన్ కార్డ్ జెరాక్స్ 4 కాపీలు, బాండ్ లేదా ఏజెంట్ ఐడి కార్డ్ జెరాక్స్ 4 కాపీలు, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, మ్యాక్సీ సైజ్ ఫోటో 4, పట్టుకుని చూపించటానికి పెద్ద సైజ్ ఫోటో ఒకటి అలాగే నామినీ ఆధార్ కార్డ్ జెరాక్స్ 4 కాపీలు, పాన్ కార్డ్ జెరాక్స్ 4 కాపీలు, బ్యాంక్ పాస్ బుక్ జిరాక్స్ 4 కాపీలు, ఇలా 4 సెట్లు తెచ్చి రాష్ట్ర కమిటీ వారికి ఇవ్వవలసినదిగా కోరారు.

నేత్ర వైద్య సేవలు ప్రజలందరూ నియోగించుకోవాలి

విశాలాంధ్ర-బెలగాం: రాష్ట్ర వ్యాప్తంగా జనవరి 2 వ తేదీ నుండి జరగనున్న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలలో నిర్వహించు నేత్ర పరీక్షలపై జిల్లా అంధత్వ నివారణ అధికారి డాక్టర్ సుకుమార్ బాబు తన కార్యాలయంలో ఆదివారం జిల్లాలో పనిచేస్తున్న నేత్ర వైద్య అధికారులు, నేత్ర వైద్య సహాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎలాంటి ఏర్పాట్లు చేసుకోవాలి, పేషెంట్ కి ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలి, తదితర విషయాలపై సమీక్ష నిర్వహించారు. . ఈ సమావేశంలో జిల్లా లో పనిచేస్తున్న నేత్ర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

హక్కుల రక్షణకై విస్తృత పోరాటాలు

విశాలాంధ్ర-బెలగాం : ఆదివాసీ హక్కుల రక్షణ కోసం విస్తృతంగా పోరాటాలు చేయాలని మాజీ ఎమ్మెల్యే కోలక లక్ష్మణమూర్తి పిలుపునిచ్చారు. స్థానిక బెలగాంలో గల గిరిజన సామాజిక భవనంలో ఆదివారం గిరిజన సంక్షేమ సంఘం నాయకులు పాలక రంజిత్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న కోలక లక్ష్మణమూర్తి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్లానింగ్ కమీషన్ రద్దు చేయడంతో జనాభా ప్రకారం సబ్ ప్రాన్ నిధులు వచ్చే పరిస్థితి లేదన్నారు. దీంతో గిరిజన సంక్షేమం, అభివృద్ధి లేకుండా పోయే ప్రమాదం వచ్చిందని దుయ్యబట్టారు. అటవీ సంరక్షణ చట్టం పేరుతో అడవి నుండి గిరిజనులను వెళ్లగొట్టేందుకు కుట్ర జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. జిసిసి మాదిరిగానే ఐటిడిఎలను నిర్వీర్యం చేసే ప్రయత్నం తీవ్రంగా జరుగుతున్న పరిస్థితిలో పోరాడి సాధించుకున్న హక్కుల పరిరక్షణ కోసం విస్తృతంగా పోరాటం చేయాలన్నారు. రైతు కూలీ సంఘం అధ్యక్షుడు వూయక ముత్యాలు మాట్లాడుతూ పోరాడే, కలసివచ్చే శక్తులతో కలిసి పోరాటాలు ముందుకు తీసుకుపోవాలన్నారు.గిరిజన సమాఖ్య నాయకులు కుండంగి లింగరాజు, పువ్వుల ప్రసాద్ మాట్లాడుతూ ఎర్ర జెండా నీడలో గిరిజన పోరాటాలు చేసి సాధించుకున్న హక్కులు పోతుంటే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. గిరిజన సంక్షేమ సంఘం నాయకులు తాడంగి సాయిబాబు మాట్లాడుతూ గిరిజన విద్య, వైద్యం గిరిజనులందరికి సక్రమంగా అందడం లేదన్నారు. గిరిజన విద్యార్థి సంఘం నాయకులు పాలవలస భగవాన్ మాట్లాడుతూ పాలకులు నిత్యం గిరిజనులకు అన్యాయం చేస్తూనే ఉన్నారని అందరూ ఐక్యంగా ప్రశ్నించాలన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ఓ నాయకులు సోమేశ్, గ్రామీణ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పి. సంగం తదితరులు ప్రసంగించారు. ఈకార్యక్రమంలో రైతు కూలీ సంఘం నాయకులు పి. శ్రీనునాయుడు, భాస్కరరావు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి టి. జీవన్న, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గరుగుబిల్లి సూరయ్య, గిరిజన నిరుద్యోగ సంఘాల నాయకులు బి. జనార్దన్, చిన్నారావు, చందు, నాగార్జున, శ్రీను, తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు.ఆదివాసీ హక్కుల పరిరక్షణ వేదిక కన్వీనర్ గా మాజీ ఎమ్మెల్యే కోలక లక్ష్మణమూర్తిని ఎన్నుకున్నారు. వేదిక కన్వీనింగ్ కమిటీ సభ్యులుగా పాలక రంజిత్ కుమార్, వూయక ముత్యాలు, కుండంగి లింగరాజు, కద్రక నీలకంఠ, తాడంగి సాయిబాబు, బొండపల్లి జనార్దన్, పీడిక అసిరయ్య, కొండతామర సోమేశ్, గొర్లి భవానీ ప్రసాద్, దాసరి సూర్యం, కోలక కొండలరావు, హిమరక చిన్నారావు, పువ్వల ప్రసాద్ తదితరులను ఎన్నుకున్నారు.

ఎస్.కోటలో సింహాద్రప్పన్న గద్దెను సందర్శించిన నియోజకవర్గ ఇంచార్జ్ కోళ్ల లలిత కుమారి

విశాలాంధ్ర-శృంగవరపుకోట: శృంగవరపుకోట గ్రామంలోని మొండి వీధిలో ఉన్న సింహాద్రప్పన్న గద్దెను శృంగవరపుకోట మండల పార్టీ అధ్యక్షులు జీఎస్.నాయుడు, పట్టణ పార్టీ అధ్యక్షులు కొనదం మల్లేశ్వరరావు, టీడీపీ నాయకులు సరిపల్లి సురేష్ (హైటెక్) ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి శృంగవరపుకోట నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్, మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ఆదివారం సందర్శించారు. అనంతరం శ్రీశ్రీశ్రీ వరాహలక్ష్మీ నృసింహస్వామి (సింహాద్రప్పన్న) వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సైకో ముఖ్యమంత్రి పాలన నుండి రాష్ట్ర ప్రజలను కాపాడాలని, రాష్ట్ర అభివృద్ధి మరియు ప్రజల అవసరాలు తెలిసిన దూరదృష్టి గల రాజకీయ నేత చంద్రబాబు నాయుడు చంద్రన్న పరిపాలన 2024లో రావాలని కోరుకునట్లు ఆమె వెల్లడించారు. అదేవిధంగా రేపు మొండి వీధిలో జరుగబోయే మహా అన్నదాన కార్యక్రమానికి పది వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో శృంగవరపుకోట మండల పార్టీ అధ్యక్షులు జీఎస్.నాయుడు, ఎస్.కోట పట్టణ పార్టీ అధ్యక్షులు కోనేదం మల్లేశ్వరరావు, విశాఖ టీడీపీ పార్లమెంటరీ కార్యనిర్వాహక కార్యదర్శి కాపుగంటి శ్రీనివాసు, రాష్ట్ర ఐటీడీపీ కిరణ్ కుమార్, నియోజకవర్గ ఐటీడీపీ ఇంఛార్జ్ అనకాపల్లి చెల్లయ్య, పెదగాడ రాజు, గనివాడ బంగారు నాయుడు, గనివాడ లక్ష్మి, హైటెక్ సురేష్, మోపాడ చిన్నికృష్ణ, రొంగలి రమణ, సరిసా అప్పారావు, గోపి, అధిక సంఖ్యలో సింహాద్రప్పన్న మాలాధారణ భక్తులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత తదితరులు పాల్గొన్నారు.

ఉప ముఖ్యమంత్రి రాజన్న దొరకు శుభాకాంక్షలు తెలిపిన టిడ్కో చైర్మన్ జమ్మాన

విశాలాంధ్ర-పార్వతీపురం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, రాష్ట్ర గిరిజన సంక్షేమ మంత్రి,అనకాపల్లి జిల్లా ఇంఛార్జి మంత్రి పీడిక రాజన్నదొరను రాష్ట్ర టిడ్కో ఛైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్ ఆదివారం సాయంత్రం కలిసి పుష్ప గుచ్చం అందజేసి ముందస్తుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈనెల4న అనకాపల్లి జిల్లాలో చేయబోయే 2744 సామూహిక టిడ్కో గృహప్రవేశాలకు రావాలని ఆహ్వానం పలికారు. సాలూరు పురపాలక సంఘం పరిధిలో జరుగుతున్న 1248 గృహాలకు సంబందించి టిడ్కో హౌసింగ్ పనుల పరోగతిపై చర్చించారు. ఈకార్యక్రమంలో సంబంధిత టిడ్కో ఇంజినీరింగ్ అధికారులు,మునిసిపల్ అధికారులు వారి సహచర సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర 2024 క్యాలెండరును టిడ్కో ఛైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్ ఆయన గృహంలో ఆవిష్కరణ చేశారు.విశాలాంధ్ర పత్రిక విలేకరుల కృషిని కొనియాడారు.

ఘనంగా డాక్టర్ వరలక్ష్మి పబ్లిక్ స్కూల్ రెండవ వార్షికోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : ఎస్.కోట మండలం, భవానీ నగర్ గ్రామంలో గల డాక్టర్ పొట్నూరు వరలక్ష్మి పబ్లిక్ స్కూల్ రెండవ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్కూల్ వ్యవస్థాపకులు కొలపర్తి రాజేంద్ర ప్రసాద్, డాక్టర్ వరలక్ష్మి, పాఠశాల డైరెక్టర్లు కె.జె.శరత్, కె.ఎల్.సిద్ధి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మాజీ ఐ.ఎం.ఎ ప్రెసిడెంట్ డాక్టర్ వి.ఎస్ ప్రసాద్, జవహర్ నవోదయ ప్రిన్సిపాల్ దుర్గాప్రసాద్ హాజరయ్యారు. అనంతరం స్కూల్ వ్యవస్థాపకులు డా.వరలక్ష్మి మాట్లాడుతూ ప్రతి పిల్లవాడికీ బుద్ధి బలంతో పాటు భుజబలం కూడా ఉండాలని అలా అయితే ఉన్నత స్థానాలకు చేరుకునే అవకాశం ఉంటుంది అని సూచించారు. తల్లి దండ్రులు తమపిల్లలను చదువు, ఆట పాటల విషయాల్లో ప్రోత్సహించాలని అన్నారు. జవహర్ నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్ దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ మారిన నూతన విద్య విధానానికి

అనుగుణముగా డాక్టర్ వరలక్ష్మి పాఠశాల నడుపుతున్న తీరును, విద్యార్థుల ప్రతిభని కొనియాడారు. పాఠశాల ప్రిన్సిపాల్ కండిపల్లి రమేష్ మాట్లాడుతూ వివిధ పోటీలలో తమ విద్యార్థులు సాధించిన ప్రతిభ, వారు సాధించిన విజయాలను వివరించారు. కాగా వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన ఆటల పోటీలు, ప్రాజెక్ట్ వర్క్ లో గెలిచిన విజేతలకు బహుమతులు అందించారు. ముఖ్య అతిధులుగా వచ్చిన వారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్.కోట మండల ఎం.ఇ.ఓ నరసింగరావు, స్కూల్ ప్రిన్సిపాల్ కండిపల్లి రమేష్, బి.పిఇ.డి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ భార్గవ్ రామ్, అకాడమి కోఆర్డినేటర్ రెక్టర్ అఫ్ ఐఐటి , నీట్ అండ్ సైనిక్ ఫౌండేషన్ మిత్తిరెడ్డి వెంకట రమణ, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గొన్నారు.

ఆటపాటలతో అంగన్‌వాడీల నిరసన

విశాలాంధ్ర-పార్వతీపురం/గుమ్మలక్ష్మీపురం: గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో అంగన్వాడీ కార్యకర్తలు సమ్మెలో భాగంగా ఆటపాటలతో వారి నిరసనను తెలియజేశారు. అంగన్వాడీ సమస్యలు తక్షణమే పరిష్కరించాలని కోరుతూ ఏపీ అంగన్వాడీ వర్కర్స్ మరియు హెల్పర్స్ యూనియన్ మండల కేంద్రంలో సమ్మె నిర్వహించారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల్లో వాగ్దానం ప్రకారం హామీలన్నీ నిలబెట్టుకోవాలని అంగన్వాడీల జీతం పెంచాలని కోరారు. గత కొన్ని రోజులుగా అంగన్వాడీలు రోజుకొక విధంగా వారి నిరసనను తెలియజేస్తున్న ప్రభుత్వం కాస్తయినా స్పందించకపోవడం విచారమని అన్నారు.ఈ కార్యక్రమానికీ రమణ మద్దత్తు తేలిపారు.

ఎస్.కోట శాఖా గ్రంథాలయంలో 'చదవడం - మాకిష్టం'

ఆటపాటలతో ఉల్లాసంగా గడిపిన విద్యార్థులు

విశాలాంధ్ర- శృంగవరపుకోట : ఎస్.కోట శాఖా గ్రంథాలయంలో లైబ్రేరియన్ దామోదర శ్రీధర్ ఆధ్వర్యంలో "చదవడం మాకిష్టం" కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులచే నీతి కథలు చదవడం, చెప్పడంతో పాటు విద్యార్థులు క్యారం బోర్డ్, చదరంగం, ఇతర ఆటలతో ఉల్లాసంగా గడిపారు. విద్యార్థులకు క్రమశిక్షణ, పుస్తక పఠనంపై లైబ్రేరియన్ శ్రీధర్ అవగాహన కల్పించారు.

151వ రోజుకు చేరుకున్న అన్న క్యాంటీన్ నిత్య అన్నదానం

విశాలాంధ్ర-శృంగవరపుకోట : పేదలి ఆకలిని తీర్చడమే లక్ష్యంతో శృంగవరపుకోట మండల కేంద్రంలో తహాశీల్దార్ కార్యాలయం ఎదుట, పుణ్యగిరి రోడ్డులో మాజీ మంత్రి స్వర్గీయ కోళ్ల అప్పలనాయుడు జ్ఞాపకార్థం, కోళ్ల పైడితల్లమ్మ ఆశీస్సులతో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ నిర్విరామముగా నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్, మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ఆధ్వర్యంలో కొనసాగుతుంది. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు సమక్షంలో 151వ రోజు అన్న క్యాంటీన్ ద్వారా ఆదివారం మధ్యాహ్నం వచ్చిన 300 మంది పేదవారికి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉచితంగా భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో అడపా సంతోష్ దాస్, గొర్రుపోటు రోహిణీ కుమార్, వారణాసి సాయి కుమార్, జాడ చంద్ర మౌళి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత పాల్గొన్నారు.

టీడీపీ కౌన్సిలర్ పై దాడి చేసిన వారిని శిక్షించాలి

విశాలాంధ్ర-పార్వతీపురం: పార్వతీపురం పురపాలక సంఘం టీడీపీ 8వ వార్డు కౌన్సిలర్ కోరాడ నారాయణరావుపై వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్ సుదీర్, ఇతరులు దాడిచేయడం అమానుషమని, దాడికి పాల్పడిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్సీ ద్వారపు రెడ్డి జగదీశ్ అన్నారు.ఆదివారం ఆయన పార్టీ కార్యాలయంలో విలేకరులసమావేశాన్ని నిర్వహించారు. కౌన్సిల్ హాల్లో ప్రజా సమస్యలపై అడిగిన ప్రశ్నలకు వైఎస్సార్‌సీపీ నేతలు సమాధానం చెప్పక భౌతికదాడులకు పాల్పడట దారుణమన్నారు.పార్వతీపురం పురపాలక సంఘంలో ఇటువంటి సంఘటనలు ఎప్పుడూ జరగలేదన్నారు. తక్షణమే నారాయణరావుపై దాడిచేసిన కౌన్సిలర్, బాధ్యులపైతగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో చట్టసభలో ఇటువంటి సంఘటనలు జరగకుండ చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ గౌరు నాయుడు, పార్టీ అధ్యక్షులు గుంట్రెడ్డి రవి కుమార్, కొల్లి తిరుపతిరావు, మాజీ పార్టీ అధ్యక్షులు దొగ్గ మోహన్,బొత్స వెంకట నాయుడు,తదితరులున్నారు.

అనుకూలించిన వాతావరణం

ఆశాజనకంగా అపరాలు

విశాలాంధ్ర -వేపాడ: మండలంలో ఈ ఏడాది అపరాల పంటలు ఆశాజనకంగా ఉన్నాయి. వాతా వరణం అనుకూలంగా ఉండడంతో ప్రస్తుతం పెసర మినుము తదితర పంటలు పచ్చదనంతో కళకళలాడుతున్నాయి. వరి కోతల అనంతరం పడిన భారీ వర్షాలకు వరి చేలు బాగా దెబ్బతిన్నప్పటికి ఆ వర్షాలు అపరాల పంటలకు బాగా అనుకూలంగా మారడండంతో రైతులకు కొంత ఊరటనిచ్చినట్లయింది. వరి పంట దిగుబడి కొంత మేర దిబ్బతిన్నప్పటికి కనీసం అపరాల పంటలైనా బాగా పండితే రైతులకు కొంత మేర ఉపశమనం కలిగే అవకాశం ఉంది. మండలంలో దాదాపుగా 80శాతం మేర పెసర మినుము పంటలు పండే అవకాశం ఉందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ఆటపాటలతో వినూత్న నిరసన

విశాలాంధ్ర -బెలగాం: అంగన్వాడి వర్కర్స్ & హెల్పర్స్ యూనియన్ పార్వతీపురం ప్రాజెక్ట్ లీడర్స్ మంత్రాపు అలివేలు, సాలూరు గౌరీమణి ఆధ్వర్యంలో సమ్మెలో భాగంగా 20వ రోజు ఆదివారం సమ్మె శిబిరంలో ఆట, పాటలతో వినూత్నంగా తమ నిరశన తెలియచేశారు. ఈ కార్యక్రమానికి పట్టణ పౌర సంక్షేమ సంఘం కార్యదర్శి పాకల సన్యాసిరావు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో సెక్టార్ లీడర్లు కె.రాజేశ్వరి, ఎం. గౌరీ, బి. సునీత, విమల, కృష్ణవేణి, అంగన్వాడీలు పాల్గొన్నారు.

పేదలకు ఉపయోగ పడేలా సేవాకార్యక్రమాలుండాలి

విశాలాంధ్ర -విజయనగరం : మనం చేపట్టే ఏ కార్యక్రమమైనా పేదవారి జీవనోపాధికి ఉపయోగ పడేలా ఉండాలని చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరి సహస్ర అన్నారు. వైసీపీ నెల్లిమర్ల నగర పంచాయతీ యువజన అధ్యక్షులు కారు కొండ హరీష్ తో పాటు వందమంది యువజన కార్యకర్తలు సిరి సహస్రను ఆదివారం మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా సిరి హస్ర వారిని కండువా కప్పి సత్కరించారు .సిరి సహస్ర నేతృత్వంలో చిన్న శ్రీను సోల్జర్స్ చేపడుతున్న కార్యక్రమాల పట్ల ఆసక్తితో వారంతా చిన్న శ్రీను సోల్జర్స్ సంస్థ లో చేరారు .అనంతరం సిరి సహస్ర మాట్లాడుతూ భవిష్యత్ లో ఎటువంటి అవసరాలు వచ్చినా చిన్న శ్రీను సోల్జర్స్ సంస్థ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలియ జేసారు. పేదల జీవనోపాధికి ఉపయోగ పడే కార్యక్రమాలు చేయాలనీ వారికీ సూచించారు.

ఘనంగా కాపు వనమహోత్సవం

విశాలాంధ్ర-కురుపాం: కురుపాం కాపు వనమహోత్సవం ను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కాపుసంక్షేమ సంఘం ప్రతినిధులు రావాడ రోడ్డు లోని మామిడి తోటలో ఉదయం నుండి అన్ని వయస్సు లవారు ఆనందంగా గడిపేందుకు ప్రత్యేక ఏర్పాటు చేశారు. మహిళలు ,యువతి యువకులుకు వివిధ రకాల ఆటలు పోటీలు నిర్వహించి విజేతలకు ఎంపీపీ శెట్టి. పద్మావతి ,విశ్రాంత ఉపాధ్యాయుడు కర్రి శ్రీరామ మూర్తి ,శెట్టి నాగేశ్వరరావు ,కులపెద్దల చేతుల మీద గా బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా ఎంపీపీ పద్మావతి మాట్లాడుతూ రాజకీయాలు కు అతీతంగా అందరూ ఐక్య మత్యంగా ఉండాలని అన్నారు. నిత్యం వ్యవసాయ పనులు తో బిజీగా ఉండే రైతులు ఒకేచోట కలిసి పండుగ లా జరుపుతున్నారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీ వి.బంగారు నాయుడు ,కాపుసంక్షేమ సంఘం అధ్యక్షుడు బలగ రామ క్రిష్ణ, నెల్లి. శ్రీనివాస్, సువ్వాన సోమేశ్వర రావు ,నేరేడు బిల్లి వంశీ,కర్రి ఉమామహేశ్వరరావు,మెరగల దుర్గారావు పాల్గొన్నారు.

రూరల్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన డిఐజీ



విశాలాంధ్ర-సాలూరు రూరల్: సాలూరు రూరల్ పోలీసు స్టేషన్ ను విశాఖపట్నం రేంజ్ డిఐజీ యస్.హరికృష్ణ ఆదివారం పార్వతీ పురం మన్యం జిల్లా యస్పీ విక్రాంత్ పాటిల్ తో కలసి తనిఖీ చేశారు. సాధారణ తనిఖీలలో బాగంగా జరిగిన ఈ తనిఖీలో పోలీస్ స్టేషను లో నమోదైన కేసుల వివరాల రికార్డును పరిశీలించారు.నమోదైన అయిన కేసుల వివరాలు,పెండింగ్ లో ఉన్న కేసుల వివరాలను రూరల్ సిఐ ధనుంజయనాయుడు,రూరల్ యస్సై ప్రయోగమూర్తి లు వివరించారు. సిబ్బంది పనితీరు,రికార్డుల నిర్వహణ, కేసుల చేధనలో పురోగతి పై డిఐజీ ఆరా తీశారు.సిఐ,యస్సై లు అందించిన వివరాలను పరిశీలించి ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.అలాగే పోలీస్‌స్టేషన్ ఆవరణాన్ని, రిసెప్షన్, లాకప్,కంప్యూటర్ గదులను పరిశీలించారు. కార్యక్రమం లో వీరితో పాటు పార్వతీపురం ఎఎస్పీ సునీల్ షారోన్,పీలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పురపాలక సంఘంలో జరిగిన సంఘటనపై తగు చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-పార్వతీపురం: శనివారం పురపాలక సంఘంలో పురపాలక సంఘం అధ్యక్షురాలు, కమిషనర్ ఉంటుండగానే టీడీపి కౌన్సిలర్ పై జరిగిన దాడిని ఖండిస్తున్నట్లు బీజేపీ జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు తెలిపారు.ఆదివారం ఆయన పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా బాధ్యులపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాన్సిల్ హాల్లో వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్, ఇతరులు చేసిన భౌతికదాడిని చూసిన వారంతా దీనిపై తక్షణమే విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఆయనతో పాటు జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి పి అప్పారావు పాల్గొన్నారు.

కొత్త సంవత్సరంలో లక్ష్యాలను చేరాలి

విశాలాంధ్ర-విజయనగరం : కొత్త సంవత్సరంలో అడుగిడుతోన్న వేళ కొత్త ఆలోచనలతో.. కొత్త లక్ష్యాలను అధిగమిస్తూ.. జీవితంలో కొత్త ఆశలను సాకారం చేసుకుంటూ అంతా ముందుకు సాగాలని, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యూత్ వింగ్. జోనల్ ఇన్ ఛార్జ్, అవనాపు విక్రమ్ ,డిసిఎంఎస్ చైర్ పర్సన్ అవనాపు భావన ఆకాంక్షించారు.

ఘనంగా జరిగిన బాలు జన్మదినవేడుకలు

విశాలాంధ్ర-పార్వతీపురం: వైఎస్సార్‌సీపీ పార్వతీపురం పట్టణ అధ్యక్షుడు కొండపల్లి బాలకృష్ణ (బాలు) జన్మదిన వేడుకలు ఆయన స్వగృహంవద్ద ఆదివారం ఘనంగా జరిగాయి. ముందుగా ఎమ్మెల్యే అలజింగి జోగారావు, బాలు బార్యయిన పురపాలక సంఘం వైస్ చైర్మన్ కొండపల్లి రుక్మిణిలు బాలుకు పుష్పగుచ్ఛెంలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలను తెలిపారు. అనంతరం కేకును కోసి జన్మదిన వేడుకలను ప్రారంభం చేసి బాలురుక్మిణి దంపతులకు ఎమ్మెల్యే కేకుని తినిపించారు. ఎమ్మెల్యేతోపాటు పురపాలక సంఘం అధ్యక్షురాలు బి. గౌరీశ్వరి, పురపాలక సంఘం కమిషనర్ రామప్పలనాయుడు, పురపాలక సంఘం కౌన్సిలర్లు, మూడు మండలాల వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు, ప్రజా ప్రతినిదులు,నాయకులు,అభిమానులు, వాలంటీర్లు తదితరులు విచ్చేసి బాలుకు శుభాకాంక్షలు తెలిపారు.

విరిగిపడిన పోల్స్‌ను పట్టించుకొనేదెవరు?

విశాలాంధ్ర-తెర్లాం/బాడంగి: మండలంలో ఆకులకట్ట సమీపంలో జాతీయ రహదారిపై ఆనుకుని ఉన్న రోడ్డు ఉన్నప్పటికీ విద్యుత్ స్తంభాలు పక్కనున్న సైట్ భాగుచేసే క్రమంలో రాత్రి వేళల్లో జెసిపి మిషన్లతో తవ్వేటప్పుడు తగిలి రెండు విద్యుత్ ఫోల్స్‌విరిగిపోయినప్పటికీ, విద్యుత్ ప్రమాదం వలన ఎవ్వరికయినా ఏమయినా జరిగితే దీనికి ఎవ్వరు భాద్యులు అని, దీనిని పట్టించుకునే నాధులే కరువయ్యారని పలువురు అంటున్నారు. వందల ఎకరాలు ల్యాండ్ ఉన్న రోడ్డు జాగాని ఆక్రమించుకున్నప్పటికీ ఎవరు అడిగే నాదులే కరువయ్యారని అధికారులు కూడా ఇటువైపు చూడడం లేదని పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మరి ఇక్కడ పని చేస్తున్న విద్యుత్ అధికారులు కూడా ఏం చేస్తున్నారో తెలియని పరిస్థితిని రియల్ ఎస్టేట్ దారులకు వస్తాది పలుకుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇలా విరిగిపడి పోయి ఉన్న పోల్స్‌ను పట్టించుకోవడం లేదంటే అందులో ఉన్న అంతరాయం ఏమిటో తెలియడం లేదని ప్రజలు అంటున్నారు.

వైద్య సేవలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజల మన్ననలను పొందుతున్న డా॥ జగన్మోహన్ రావు

విశాలాంధ్ర-బెలగాం: వైద్య వృత్తిలో చేరినప్పటి నుండి ప్రజారోగ్యమే ధ్యేయంగా నిత్యం అందుబాటులో ఉంటూ వైద్య సేవలందిస్తూ, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు చేపడుతూ పిహెచ్సి స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు వైద్య సేవలందించడంలో తనదైన శైలిని కొనసాగిస్తూ ప్రభుత్వం ప్రజల ఆరోగ్య రీత్యా అమలు చేస్తున్న అన్ని ఆరోగ్య కార్యక్రమాలపై ప్రజలకు అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పిస్తున్నారు ఆయనే మన పార్వతీపురం మన్యం జిల్లా హెల్త్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. టి. జగన్మోహన్ రావు. తరచుగా గ్రామాలను, గిరిజన ప్రాంతాలను సందర్శిస్తూ చిన్నారులు, గర్భిణీల ఆరోగ్య స్థితిగతులను పర్యవేక్షణ చేస్తున్నారు. అదేవిధంగా వసతిగృహ పాఠశాల, కళాశాల విద్యార్థులకు ఆరోగ్యంపై పూర్తి అవగాహన కల్పిస్తున్నారు.

సామాజిక సేవలు : ఒక వైపు వైద్య సేవలందిస్తూ ఆయా తన ప్రత్యేక రోజులను పురస్కరించుకొని పేదలకు వస్తురూపేణా, నిత్యావసరాల రూపంలో సేవలందించడం గమర్హనీయం.

చదవడం- మాకిష్టం

విశాలాంధ్ర-తెర్లాం: మండలం లో తెర్లాం శాఖా గ్రంధాలయం లో ఆదివారం చదవడం మాకిస్టం అనే కార్యక్రమాన్ని సందర్భం పుస్తక ప్రదర్శన నిర్వహించడం అయినది.ఈ కార్యక్రమం లో విద్యార్థులచే అర్య భట్టి కథలు , బాలహెల,అక్బర్ - బీర్బల్ కథలు మరియు నీతి కథలు చదివించడం చెప్పడం జరిగింది మరియ చిల్డ్రన్ క్లబ్ లో భాగంగా విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి 12 మంది విద్యార్థులు పాల్గొన్నారు అని స్థానిక గ్రంధాలయ అధికారి సి హెచ్ కృష్ణ మూర్తి తెలిపారు.

కొప్పల వెలమ సంఘాలు ఆత్మీయ కలయిక వన సమారాధన కార్యక్రమం

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: పార్వతీపురం మండలంలో గల వెంకంపేట చినబొండపల్లి సమీపంలో గల చర్చి పక్కని మామిడి తోటలో ఈ యొక్క కొప్పల వెలమ సంఘాల ఆత్మీయ కలయిక అన్న సమారాధన మరియు ఆధ్యాత్మిక పౌరాణిక జానపద సాంఘిక కళాకారుల ఆటపాటలతో ఆహ్లాదకరంగా జరిగింది రాజకీయ నాయకులు ఉద్యోగస్తులు వ్యాపారస్తులు సామాన్య ప్రజానీకం వేలాదిగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ ఆత్మీయ కలయిక ప్రెసిడెంట్ చల్లారపు రమేష్నాయుడు జనరల్ సెక్రెటరీ చొక్కాపు వెంకటరావు. ట్రెజరీ మరిచెర్ల కార్తీక్ నాయుడు. మరియు చుక్క భాస్కర రావు గారి ఆధ్వర్యంలో జరిగింది మాజీ ఎమ్మెల్సీ బీసీ నాయకులు ద్వారపురెడ్డి జగదీష్ మాట్లాడుతూ విజయనగరం ముమ్మడి జిల్లా పార్వతీపురం మన్యం జిల్లాలో కొప్పల వెలమ సంఘాలు సామాజికపరంగా ఆర్థికపరంగా అన్ని రంగాలలో ముందున్నప్పటికీ రాజ్యాంగపరంగా అన్ని సీట్లు రిజర్వ్ అయినప్పటికీ ఏ పార్టీ నుంచిఅయినా ఎవరు పోటీ చేసిన కొప్పలవెలమ నాయకులు ముందుండి నడిపించాలని ఆ సామాజిక వర్గానికి ఆనాయకులకి విలువలు ఇవ్వవలసిన అవసరం ఉందని రాబోయే ఎన్నికల్లో అందరం కలిసి ఉండి మన బలాన్ని తెలియజేయాలని అన్నారు మహిళలు మాట్లాడుతూ ఈ ఆత్మీయ కలయిక వన సమారాధన ఎంతో ఆహ్లాదకరంగా సంతోషంగా ఉందన్నారు నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు బాగా చేశారు అన్నారు.

చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్రాభివృద్ధి

మహిళా నాయకురాలు పద్మ

విశాలాంధ్ర-వంగర: కుంటుపడి అన్నిరకాలుగా వెనుక బడిపోయిన ఈ రాష్ట్రాభివృద్ధి జరగాలంటే చంద్రబాబు తోనే సాధ్య మవుతుందనీ, రాజాం నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ బీసీ సెల్ ఉపాధ్యక్షురాలు గంట పద్మ అన్నారు. ఆదివారం నాడు ఆమె విలేఖర్లతో మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వం జగన్ మోహన్ రెడ్డి తో రాష్ట్ర అభివృద్ధి పూర్తిగా కుంటు పడిందని ఆమె అవేదన వ్యక్తం చేశారు. కుంటుపడిన ఆంధ్ర రాష్ట్రాన్ని బాగు చేయాలంటే మళ్లీ చంద్రబాబు నాయుడు రావాలి,రానున్న 2024 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేది తెలుగు దేశం,జనసెన పార్టీ ప్రభుత్వం,చంద్ర బాబు నాయుడు ముఖ్యమంత్రి కావటం తథ్యమన్నారు.దీనిని ఎవరూనపలేరని ఆమె అన్నారు. ఈ రాష్ట్రాన్ని జగన్ మోహన్ రెడ్డి గత నాలుగు సంవత్సరాలు 10 నెలలుగా ఆంధ్రాను చెడుగుడు ఆడాడుతప్పచేసిందేమీ లేదని ఆమె మండిపడ్డారు. ఆంధ్రప్రదేశ్ లో అభివృద్ధి, సంక్షేమం ఈ రెండు కూడా 30ఏళ్లు వెనక్కి వెళ్ళిపోయిందని ఆమె ధ్వజ మెత్తారు. ఈ రాష్ట్రంలో పరిశ్రమలు లేవు,ఉన్న పరిశ్రమలు అన్నీ బయటకు పోయాయని,కొత్త పరిశ్రమలు రాలేదని, రియల్ ఎస్టేట్ లేవు, భవన నిర్మాణ కార్మికులు లబోదిబోమంటున్నారని మండిపడ్డారు. అంతేకాకుండా ఇసుక దోపిడీ,భూదోపిడీలతో రాష్ట్రాన్ని సర్వ నాశనం చేశారనీ విమర్శించారు. అధికారాన్ని అడ్డుపెట్టు కొని ఇష్టాను సారంగా దోచుకున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో మద్యపాన నిషేధం చేస్తానని మాయ మాటలు చెప్పి,స్వంత మద్యం ను విచ్చల విడిగా,గ్రామాల్లో బెల్టు షాపులుతో నిండి పోయాయనీ ఆమె ధ్వజమత్తారు. సారాను లేకుండా చేస్తాను అన్న జగన్ రెడ్డి సంక్రాతి పోయాక ఎన్నికలు వస్తున్నాయి ఏం చేస్తాడో చూద్దామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మొత్తం కల్తీ మందులే ఏవీ పనిచేయవు, అవసరమైనవి దొరకవన్నారు. రాష్ట్రంలో రఅవసరమైనవి దొరకవన్నారు. రాష్ట్రంలో రోడ్లు పూర్తిగాగోతులతో నిండిపోయి ఆకారాలు కోల్పోయాయని, అయినాపూర్తిగా పట్టించుకోవటం లేదని ఆమె మండిపడ్డారు.రోడ్లు పూర్తిగా పాడైనప్పటికీ, హెలికాప్టర్ లో వస్తున్నావు,వెళు_న్నావు,ఎప్పుడైనా రోడ్డు ప్రయాణం చేసావా ఈ నాలుగున్నరఏళ్ళలోన ని ప్రశ్నించారు.గత ఎన్నికల ముందు ఆం%ఎజజ%ధ్ర ప్రదేశ్ ను ఆదుకొంటానన్నారు,కానీ నీవు ఆడిన ఆటలో చాలామంది నలిగిపోయారు జగన్ రెడ్డి అంటూ విమర్శలు గుప్పించారు.ఇప్పుడు ఇంకెవరితో ఆడుకోవద్దనీ,ఎవరు కాలు చేతులు విరగగొట్టొద్దనీవ్యంగ్యంగా అన్నారు. ప్రజలందరూ ఎన్నికలు కోసం ఎదురు చూస్తున్నారని, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బంగాళాఖాతంలో కలపడానికి సిద్ధంగా ఉన్నారనీ ఆమె తీవ్రవిమర్శలు గుప్పించారు. రానున్న ఎన్నికల్లో తెలుగు దేశం, జనసే న గెలుపు తధ్య మని చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావటం ఖాయమని,ఆయన సీ ఎం అయితే కుంటపడిన ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తారని ఆమె అన్నారు. సైకో పోవాలి,సైకిల్ రావాలని రాష్ట్ర మంతటా ప్రజలు ఎన్నికల కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు.

నవనీత అలంకరణలో నేడు శ్రీవేణుగోపాల స్వామిదర్శనం

విశాలాంధ్ర-సీతానగరం: ధనుర్మాసంలో భాగంగా నేడు సీతానగరం మండల కేంద్రంలోని శ్రీవేణు గోపాలస్వామి వారిని నవనీత ఉత్సవం పేరిట పూజలు నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేశామని అర్చకులు శ్రీనివాసాచార్యులు తెలిపారు. స్వామి వారిని వెన్నతో అలంకరణ చేసి దర్శనాన్ని కల్పిస్తున్నట్లు తెలిపారు.కావున భక్తులంత స్వామివారిని దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు. ఇదిలా ఉండగా ప్రతీరోజూ ఆలయం లో ధనుర్మాస పూజలను గోవిందమాల ధరించిన భక్తులు భక్తి శ్రద్ధలతో వేకువ జామునుండి చేస్తున్నారు. గోవింద నామ స్మరణతో హోరెత్తిస్తున్నారు.

కొనసాగుతున్న అంగన్వాడీ కేంద్రాల సిబ్బంది సమ్మె

విశాలాంధ్ర,సీతానగరం : సమస్యల పరిష్కారం కోరుతూ గత 20రోజులుగా అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు చేస్తున్న సమ్మెకు వివిధ సంఘాల నాయకులు మద్దతు ఇస్తూ వారికి న్యాయం చేయాలని కోరుతున్నారు.అంగన్వాడీ కేంద్రాల సిబ్బంది కోర్కెలు తీర్చాలని వారంతా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తున్నారు. అరకొర వేతనాలతో ఎలా బతకాలని ప్రశ్నిస్తున్నారు. జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి యమ్మల మన్మధరావు, మధ్యాహ్న భోజన సంఘంజిల్లా కార్యదర్శి వై శాంతికుమారి, సిఐటియు నాయకులు గవర వెంకటరమణ, అంగన్వాడి యూనియన్ జిల్లా నాయకులు గంట జ్యోతి, మండల నాయకులు మరడ సత్యవతి, పి.యశోద వంగపండు లక్ష్మి, కే. శైలజ మరిశర్ల సునీత తదితర అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు పాల్గొన్నారు

ఎయిర్ పోర్ట్ అప్రోచ్ రోడ్డు నష్ట పరిహారానికి రైతు వేడుకోలు

ఎయిర్‌పోర్ట్ సర్వేయర్లు తప్పుగా సర్వే చేశారంటూ కలెక్టరు కు ఫిర్యాదు

పలుమార్లు భూసేకరణ అధికారులు కలిసినా సరే స్పందించలేదని ఆవేదన

విశాలాంధ్ర-భోగాపురం: ఎయిర్‌ఫోర్ట్ అప్రోచ్ రోడ్డు నష్ట పరిహారం సక్రమంగా అందలేదని భోగాపురం చెందిన రైతు ఆవేదన వ్యక్తం చేశారు. ఎయిర్పోర్ట్ సర్వే జరిగినప్పుడు సర్వేయర్లు తప్పుగా సర్వే చేశారంటూ కలెక్టరు కు ఫిర్యాదు కూడా చేశారు.పలుమార్లు భూసేకరణ అధికారులు కలిసినా సరే తమకు న్యాయం చేయలేదని వాపోయారు. వివరాల్లోకి వెళ్లితే అంతర్జాతీయ హరిత విమానాశ్రయం అప్రోచ్ రోడ్డు భూసేకరణలో భాగంగా మాతా శిరోమణి, అడపా వరహాలమ్మ తమకు గూడెపువలస రెవెన్యూ పరిధిలో అప్రోచ్ రోడ్డు కొరకు సర్వేనెంబర్ 42-1 భాగములో మొత్తం ఎకరా 1-50 సెంట్లులో 0-27 సెంట్లు భూమి పోయినట్లు అధికారులు నిర్ధారించి నష్ట పరిహారం చెల్లించారని, కానీ వాస్తవానికి ఎక్కువ భూమి పోయినట్లు రైతులు గుర్తించి అప్పట్లోనే ఎయిర్ పోర్ట్ డిప్యూటీ కలెక్టర్, ఆర్డీవోలకు తెలియజేసినప్పటికీని కాలయాపన చేసి పట్టించుకోలేదని, పలుమార్లు కలిసి నివేదించినప్పటికీని స్పదించి సమస్యను పరిష్కారం చేయలేదని అన్నారు. కానీ ఇటీవలే ముఖ్యమంత్రి ఏప్రిల్ లో శంకుస్థాపన అనంతరం ఎయిర్పోర్ట్ నిర్మాణ సంస్థకు జిఎంఆర్ కు భూమిని అప్పగించడంతో మరలా తమ జరాయితీ భూమిని సర్వే అధికారులు వేసిన సరిహద్దు రాళ్ల ప్రకారం సర్వే చేయించుకోగా హద్దులు సుమారు 0.70 సెంట్లు పోయినట్లు నిర్ధారించుకున్నామని, దీని ప్రకారం ఎక్కువ భూమి పోయినట్లు రైతులు ఆర్డీవో కి ఫిర్యాదు చేయగా నాలుగు నెలలు కాలయాపన చేశారని, ఇటీవలే జిఎంఆర్ కి భూమిని అప్పగించిన క్రమంలో సరిహద్దు రాళ్లను మరలా మార్చడంతో స్పందన కార్యక్రమంలో(జగనన్నకు చెబుదాం) ఫిర్యాదు చేయగా దీనిపై స్పందించిన ఆర్డిఓ ఎయిర్ పోర్ట్ సర్వేయర్ ద్వారా పూర్తి వివరాలు అందించాలన్నారు. అయినా అధికారుల స్పందించ లేదనీ రైతులు ఎప్పుడు కలిసినప్పటికీని ఖాళీగా లేదని, ఆర్డీవో ని కలవమని చెప్పన్నారు. ఆర్డిఓ కార్యాలయంలో కలిస్తే తహాశీల్దార్ కలవమని చెప్పన్నారు. కొబ్బరి తోటలో సుమారు 35 కొబ్బరి చెట్లను తొలగించినప్పటికీని ఒక చెట్టుకి కి కూడా నష్టపరిహారం చెల్లించకపోవడం విడ్డూరంగా ఉంది. సర్వే చేయనందున తీవ్రంగా నష్టపోయామని రైతులు చెప్పన్నారు. తప్పుడు సర్వే చేసిన అధికారుల పై ఎటువంటి చర్యలు తీసుకోకుండా జిల్లా అధికారులు ఎందుకు కాపాడుతు న్నారనేది అంతు పట్టడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు.సుమారు 40 సెంట్లు భూమికి ఇంకా నష్ట పరిహారం చెల్లించకుండా తాత్సారం చేయడం వెనుక అంతర్యం ఏమిటో అర్థం కావట్లేదని తెలియజేశారు. వెంటనే సర్వే చేసి సమస్యను పరిష్కరించి తగు న్యాయం చేయవలసిందిగా డిమాండ్ చేశారు. ఇక్కడ న్యాయం జరగక పోతే కోర్టును ఆశ్రయిస్తాం అని బాధిత రైతు మాత శిరోమణి తెలిపారు.